తెలంగాణ ప్రభుత్వం

కలెక్టర్ కార్యాలయము, సంగారెడ్డి జిల్లా

**మహిళా, శిశు, వికలాంగుల మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ, సంగారెడ్డి జిల్లా**

# సంగారెడ్డి (ఉమ్మడి మెదక్ జిల్లా) వికలాంగుల బ్యాక్ లాగ్ ఉద్యోగాల నియామక ప్రకటన 2016-17

**లేఖ సంఖ్య: A2/484-1/SRD/2016-17** తేది: 03-02-2018

శారీరక అంగవైకల్యం గల వ్యక్తులు, అంధులు మరియు మూగ చెవిటి వారి కోసం కేటాయించబడిన బ్యాక్‌లాగ్ ఖాళీల క్రింద పరిమిత నియామకానికి దిగువ అనుబంధంలో ఇవ్వబడిన నిర్ణీత ప్రొఫార్మాలో ఈ ప్రకటన వెలువడిన తేదీ నుండి 15 రోజులలోగా అర్హులైన సంగారెడ్డి (ఉమ్మడి మెదక్ జిల్లా) చెందిన వికలాంగ అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరబడుచున్నవి. వయస్సు 01-01-2018 నాటికి 18 సం.లు నిండి ఉండాలి. గరిష్ట వయస్సు 54 సంవత్సరాలు దాటరాదు. నోటిఫికేషన్ వెలువడిన తేది: 20-02-2018 సాయంత్రం 5.00 గంటలలోపు మాత్రమే దరఖాస్తులు స్వీకరించబడును.

**(గ్రూప్-IV) సర్వీసెస్ ఉద్యోగ ఖాళీల వివరాలు:**

| క్ర. సం. | ఉద్యోగము పేరు | అంధులు (VH) | బధిరులు (HH) | శారీరక వికలాంగులు (OH) | మొత్తం |
|---|---|---|---|---|---|
| 1 | జూనియర్ అసిస్టెంట్ (1) | 1-(స్త్రీ) | -- | -- | 1 |
| 2 | టైపిస్టులు (2) | 1-(జనరల్)<br>1-(స్త్రీ) | 1 (జనరల్) | -- | 3 |
| | **మొత్తము** | 3 | 1 | 0 | 4 |

**అర్హతలు:** 1) భారత ప్రభుత్వంచే గుర్తింపు పొందిన యూనివర్సిటీ యందు నిర్వహించబడే ఏదేని కోర్సు యందు డిగ్రీ ఉత్తీర్ణత పొందివుండాలి. కంప్యూటర్ పరిజ్ఞానం కలిగి ఉండాలి. రాష్ట్ర సాంకేతిక విద్యాశాఖ వారిచే నిర్వహించబడే ఇంగ్లీష్ టైప్ రైటింగ్ లోయర్ గ్రేడ్ ఉత్తీర్ణత. 2) డిగ్రీ ఉత్తీర్ణత, తెలుగు టైప్‌రైటింగ్ హయ్యర్ గ్రేడ్ ఉత్తీర్ణత లేనిపక్షంలో తెలుగు లోయర్ అభ్యర్థులు పరిశీలించబడును. తెలుగు లోయర్/ హయ్యర్ లేని పక్షంలో ఇంగ్లీష్ హయ్యర్ అభ్యర్థులు పరిశీలించబడును. ఇంగ్లీష్ హయ్యర్ లేనిపక్షంలో ఇంగ్లీష్ లోయర్ అభ్యర్థులను పరిశీలించబడును. కంప్యూటర్ పరిజ్ఞానం కలిగి ఉండాలి.

**(గ్రూప్-IV) సర్వీసెస్ () పరిధిలో రాని ఉద్యోగ ఖాళీల వివరాలు:**

| క్ర. సం. | ఉద్యోగము పేరు | అంధులు (VH) | బధిరులు (HH) | శారీరక వికలాంగులు (OH) | మొత్తం |
|---|---|---|---|---|---|
| 1 | ఆఫీస్ సబార్డినేట్ | | 1(స్త్రీ),1(జనరల్) | 1 (జనరల్) | 3 |
| 2 | ఆఫీస్ సబార్డినేట్ (ZGS) | | 1 (జనరల్ | | 1 |
| 3 | యం.యస్.ఓ. | | 1 (పు) | | 1 |
| 4 | దోబి | 1-(జనరల్) | | | 1 |
| 5 | ఫిషర్ మ్యాన్ | 1-(స్త్రీ) | | | 1 |
| | **మొత్తం** | 2 | 4 | 1 | 7 |

**అర్హతలు:** 1) 7వ తరగతి ఉత్తీర్ణులై ఉండాలి. 2) 8వ తరగతి ఉత్తీర్ణులై ఉండాలి. 3) 8వ తరగతి ఉత్తీర్ణత. St. Johns Ambulance Certificate కలిగి ఉండాలి. 4) 8వ తరగతి ఉత్తీర్ణులై ఉండాలి. 5) 7వ తరగతి ఉత్తీర్ణత మరియు IFTC Training కోర్సు వరంగల్ యందు మూడు నెలల శిక్షణ కలిగి ఉండాలి. ఇతర వివరములకు ఈ కార్యాలయ పని వేళల్లో సంప్రదించగలరు.

DIPR R.O.No.2919/CL/Advt/1/1/2017-18, Dt:05-02-2018 సం/- జిల్లా కలెక్టర్, సంగారెడ్డి

# తెలంగాణ ప్రభుత్వము
## కలెక్టరు కార్యాలయము, సంగారెడ్డి జిల్లా.
## మహిళా,శిశు, వికలాంగుల మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ –సంగారెడ్డి
## సంగారెడ్డి (ఉమ్మడి మెదక్ జిల్లా) వికలాంగుల బ్యాక్ లాగ్ ఉద్యోగాల నియామక ప్రకటన 2016–17

లేఖ సంఖ్య: A2/484-1/SRD/2016-17 తేది: –02–2018

1. శారీరక అంగ వైకల్యం గల వ్యక్తులు, అంధులు మరియు మూగ చెవిటి వారి కోసం కేటాయించబడిన బ్యాక్‌లాగ్ ఖాళీల క్రింద పరిమిత నియామకానికి దిగువ అనుబంధంలో ఇవ్వబడిన నిర్ణీత ప్రొఫార్మలో ఈ ప్రకటన వెలువడిన తేది నుండి 15 రోజులలోగా అర్హులైన సంగారెడ్డి(ఉమ్మడి మెదక్ జిల్లా) చెందిన వికలాంగ అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరబడుచున్నవి.
2. వయస్సు 01–01–2018 నాటికి అభ్యర్థి కనీస వయస్సు 18 సం.లు నిండి ఉండాలి. అలాగే గరిష్ట వయస్సు 54 సం.లు దాటరాదు.
3. G.O.Ms.No.31,WDCW(DW) Dept. dt.01-12-2009 ప్రకారం ఏర్పాటు చేయబడిన జిల్లా మెడికల్ బోర్డుచే (సదరం) జారీ చేయబడి కనీసం 40% అంగ వైకల్యముతో ధృవీకరణ పత్రం (సదరం)ను దరఖాస్తుతో పాటు జతపరచాలి.బదిరులకు పై ఉత్తర్వుల మేరకు ఉద్యోగ రిజర్వేషన్‌కు సూచించిన కనీస అంగవైకల్య అర్హత 75% కలిగి ఉండాలి.
4. అభ్యర్థులు తమ దరఖాస్తుతో పాటు ధృవ పత్రములు విద్యార్హతలు/పుట్టిన తేది/టెక్నికల్/ఇతర అర్హతలు తదితర ధృవపత్రముల ప్రతులను మరియు ఎంప్లాయిమెంట్ కార్డు జిరాక్స్ ప్రతిని తప్పక జతపరచాలి. దరఖాస్తులో దరఖాస్తుదారుని ఫోన్ నంబరు తప్పక సూచించవలెను.
5. దరఖాస్తుతో జత పరిచే ధృవ ప్రతులను గెజిటెడ్ అధికారిచే అటెస్టేషన్ చేయించాలి.
6. దరఖాస్తుతో పాటు ఇటీవలి దిగిన పాస్‌పోర్టు సైజు ఫోటోగ్రాఫ్ ను జతపరచాలి. ఫోటో గ్రాఫ్ పైన ముందు భాగంలో ఇంకుతో అభ్యర్థి సంతకం చేయాలి.
7. 4 నుండి 10 వ తరగతి వరకు (స్టడి) బోనఫైడ్స్ సర్టిఫికేట్లు జతచేయాలి. మరియు సంబందిత తహసిల్దారుచే పొందిన నివాస ధృవీకరణ పత్రము జతచేయాలి. ఇట్టి ఉద్యోగాలకు **"(ఉమ్మడి మెదక్ జిల్లాకు)"** చెందిన **"స్థానిక అభ్యర్థులు మాత్రమే దరఖాస్తు చేసుకొనుటకు అర్హులు"**.
8. ప్రత్యేక పాఠశాలలో చదివిన అంధులు, బదిరులు లోకల్ అభ్యర్థిత్వ విషయంలో జి.ఒ.యం.యస్. నం.104, జి.ఎ.డీ. శాఖ తేది.24–03–2000 మినహాయింపు వర్తించును. పై నిబందనల క్రింద లోకల్ అభ్యర్థితం క్లయించేసి అంధులు,బదిరులు, స్టడీ సర్టిఫికేట్‌లు మరియు వారి యొక్క తల్లి దండ్రుల నివాస ధృవ పత్రాలు జతపర్చవలెను. లేనిచో నాన్ లోకల్ అభ్యర్థిగా పరిగణించబడుదురు.
9. ప్రకటనలో పేర్కొనిన ఉద్యోగములకు సూచించిన విద్యార్హతలకు సంబందించిన ఉత్తీర్ణత మార్కుల జాబితాను (మెమో) తప్పక జతపర్చవలెను.
10. ఇది వరకే ప్రభుత్వ ఉద్యోగులైన అభ్యర్థులు ఈ ప్రకటననుసరించి దరఖాస్తు చేసుకొనదలిచినచో వారి పై అధికారి యొక్క అనుమతి పత్రముతో మాత్రమే దరఖాస్తు చేసుకొనవలెను. లేని యెడల దరఖాస్తు తిరస్కరించబడును.

**పైన పేర్కొన్న ధృవపత్రాలు జతచేయని యెడల దరఖాస్తులు తిరస్కరించబడును.**

11. అభ్యర్థులు తమ అర్హతలను బట్టి ప్రతి ఉద్యోగమునకు విడివిడిగా దరఖస్తు చేయవలసి ఉంటుంది. లేనిచో అభ్యర్థి మొదట సూచించిన ఉద్యోగమునకు మాత్రమే అట్టి దరఖాస్తును పరిశీలించబడుతుంది.
12. పూర్తి చేసిన దరఖాస్తులను ఏ ఉద్యోగానికి దరఖాస్తు చేస్తున్నారో కవర్ పై స్పష్టంగా వ్రాసి దరఖాస్తును శ్రీయుత కలెక్టర్, సమీకృత కలెక్టరేట్ కార్యాలయము,సంగారెడ్డిలో గల జిల్లా రెవెన్యూ అధికారి కార్యాలయములో గల డ్రాప్ బాక్స్ నందు సమర్పించవలసినదిగా కోరనైనది. **నోటిఫికేషన్ వెలువడిన తేది. 20–02–2018 సాయంత్రం 5.00 గంటల లోపు మాత్రమే దరఖాస్తులు స్వీకరించబడును.** నిర్ణీత తేది తరువాత చేరిన దరఖాస్తులు స్వీకరించబడవు.
13. పోస్టుల ఖాళీల వివరములు ఈ దిగువ ఇవ్వబడినవి. పరిస్థితులను బట్టి పేర్కొనిన ఖాళీల సంఖ్య పెరగవచ్చు లేదా తగ్గవచ్చు.
14. గ్రూప్–IV సర్వీసెస్ పోస్టులకు ప్రభుత్వ ఉత్తర్వుల సంఖ్య. 74, జనరల్ అడ్మినిస్ట్రేషన్(సర్వీసు–ఎ) శాఖ, తేది.14–02–2007 ప్రకారముగా నిర్దేశిత విద్యార్హతలతో వచ్చిన మార్కుల మెరిట్‌పై ఎంపిక చేయబడును.మరియు జూనియర్ అసిస్టెంట్/టైపిస్ట్ ఉద్యోగాలకు G.O.Ms.No.133, 135 GA(SER-B) Department Dept. dt.12-05-2014 ప్రకారం డిగ్రీలోని మార్కుల మెరిట్ మరియు సర్వీస్ కమీషన్/డి.యస్.సి చే నిర్వహించబడు ఆఫీస్ ఆటోమేషన్ మరియు కంప్యూటర్ వినియోగము పై పరీక్ష నిర్వహించబడును. ఆయా పరీక్షలలో ఉత్తీర్ణులైన వారిని జూనియర్ అసిస్టెంట్/టైపిస్ట్ ఉద్యోగాలకు ఎంపిక చేయబడును.
15. గ్రూప్–IV సర్వీసెస్ మినహా పోస్టులకు అభ్యర్థుల విద్యార్హత, వికలాంగత్వశాతము, వయస్సు, ఎంప్లాయిమెంట్ సీనియారిటి మెరిట్ ఆధారంగా నియామకం జరుపబడును.
ఒక వేళ సమాన మార్కులు వచ్చిన యెడల వికలాంగత్వం అధికముగా ఉన్నవారికి ప్రాధన్యత ఇచ్చి ఎంపిక చేయబడును. నిర్దేశించబడిన విద్యార్హతలు లేని దరఖాస్తులు స్వీకరించబడవు.
16. సరియైన రూపంలో నిర్ణీత డాక్యుమెంట్‌లు మరియు సర్టిపికేట్ లేకుండా మరియు గడువు తేది తర్వాత అందిన దరఖాస్తులు తిరస్కరించబడును. ఈ విషయములో ఎట్టి ఉత్తర ప్రత్యుత్తరములు జరుపబడువు.

## గ్రూప్ IV–సర్వీసెస్ ఉద్యోగ ఖాళీల వివరాలు:

| క్ర.సం | ఉద్యోగము పేరు | అంధులు (VH) | బధిరులు (HH) | శారీరక వికలాంగులు (OH) | మొత్తం | అర్హత |
|---|---|---|---|---|---|---|
| 1 | జూనియర్ అసిస్టెంట్ | 1–(స్త్రీ) | - | - | 1 | 1.భారత ప్రభుత్వంచే గుర్తింపు పొందిన యూనివర్సిటీ యందు నిర్వహించబడే ఏదేని కోర్సు యందు డిగ్రీ ఉత్తీర్ణత పొందిఉండాలి.<br>2.కంప్యూటర్ పరిజ్ఞానం కలిగి ఉండాలి.<br>3.రాష్ట్ర సాంకేతిక విద్యాశాఖ వారిచే నిర్వహించబడు/నిర్వహింబడిన కీ బోర్డుపై ఇంగ్లీష్ టైప్ రైటింగ్ లోయర్ గ్రేడ్ ఉత్తీర్ణత. |
| 2 | టైపిస్టులు | 2<br>1–(జనరల్)<br>1–(స్త్రీ) | 1<br>(జనరల్) | - | 3 | 1.భారత ప్రభుత్వంచే గుర్తింపు పొందిన యూనివర్సిటీ యందు నిర్వహించబడే ఏదేని కోర్సు యందు డిగ్రీ ఉత్తీర్ణత పొందిఉండాలి.<br>2.రాష్ట్ర సాంకేతిక విద్యాశాఖ వారిచే నిర్వహించబడు/నిర్వహింబడిన కీ బోర్డుపై తెలుగు టైప్ రైటింగ్ హయ్యర్ గ్రేడ్ ఉత్తీర్ణత<br>3.టైప్ రైటింగ్ తెలుగు హయ్యర్ లేని పక్షంలో టైప్ రైటింగ్ తెలుగు లోయర్ అభ్యర్థులు పరిశీలించబడును.<br>4.టైప్ రైటింగ్ తెలుగు లోయర్/ హైయ్యర్ లేని పక్షంలో టైప్ రైటింగ్ ఇంగ్లీష్ హయ్యర్ అభ్యర్థులు పరిశీలించబడును.<br>5.టైప్ రైటింగ్ ఇంగ్లీష్ హైయ్యర్ లేని పక్షంలో టైప్ రైటింగ్ ఇంగ్లీష్ లోయర్ అభ్యర్థులు పరిశీలించబడును.<br>6.కంప్యూటర్ పరిజ్ఞానం కలిగి ఉండాలి. |
| | మొత్తం | 3 | 1 | 0 | 4 | |

## గ్రూప్ IV–సర్వీసెస్ () పరిధిలో రాని ఉద్యోగ ఖాళీల వివరాలు:

| క్ర.సం | ఉద్యోగము పేరు | అంధులు | బధిరులు | శారీరక వికలాంగులు | మొత్తం | విద్యార్హతలు |
|---|---|---|---|---|---|---|
| 1 | ఆఫీస్ సబార్డినేట్ | | 1 (స్త్రీ)<br>1 (జనరల్) | 1 (జనరల్) | 3 | 7వ తరగతి ఉత్తీర్ణులై ఉండాలి. |
| 2 | ఆఫీస్ సబార్డినేట్ (ZGS) | | 1 (జనరల్) | | 1 | 8వ తరగతి ఉత్తీర్ణులై ఉండాలి. |
| 3 | యం.యన్.ఒ. | | 1 (పు) | | 1 | 8వ తరగతి ఉత్తీర్ణత మరియు St.Johns Ambulance Certificate కలిగి ఉండాలి. |
| 4 | దోబి | 1 (జనరల్) | | | 1 | 8వ తరగతి ఉత్తీర్ణులై ఉండాలి. |
| 5 | ఫిషర్‌మ్యాన్ | 1(స్త్రీ) | | | 1 | 7వ తరగతి ఉత్తీర్ణత మరియు IFTC Training కోర్సు వరంగల్ యందు మూడు నెలల శిక్షణ కలిగి ఉండాలి. |
| | మొత్తం. | 2 | 4 | 1 | 7 | |

నోట్:–అంధులు మరియు బదిరులు వారికొరకై నడుపబడుచున్న ప్రత్యేక పాఠశాలలో చదివినట్లయితే వారి యొక్క తల్లి దండ్రుల నివాస ప్రాంతాన్ని వారి స్థానిక ప్రాంతంగా గుర్తిస్తారు.

Sd/-

జిల్లా కలెక్టర్

సంగారెడ్డి.

దరఖాస్తు నమూనా

**వికలాంగుల బ్యాక్‌లాగ్ ఉద్యోగముల నియామకములు – 2016–17**
**జిల్లా కలెక్టర్, సంగారెడ్డి గారికి.**

అభ్యర్థి పాస్ పోర్టు సైజు పోటో,ఫోటోపై అభ్యర్థి సంతకం

...................................................... ఉద్యోగము కొరకు దరఖాస్తు.

1. అభ్యర్తి పూర్తి పేరు (విడి అక్షరాలలో) : ___________________________
2. తండ్రి పేరు/భర్త పేరు : ___________________________
3. పుట్టిన తేది మరియు వయస్సు : ___________________________
4. జన్మస్థలం : ___________________________
5. <u>ప్రస్తుత చిరునామా</u> : ___________________________
   ఇ.నం. మరియు వీధి : ___________________________
   గ్రామము. : ___________________________
   మండలము : ___________________________
   జిల్లా : ___________________________
6. <u>శాశ్వత చిరునామా</u> : ___________________________
   ఇ.నం. మరియు వీధి : ___________________________
   గ్రామము. : ___________________________
   మండలము : ___________________________
   జిల్లా : ___________________________
7. వికలాంగత్వ వివరాలు
   1). ఎ).అంధులు –( ) బి). బధిరులు– ( ) సి). శారీరక వికలాంగులు– ( )
   అంగవైకల్య శాతము(సదరం సర్టిఫికేట్ ననసరించి):
8. మాతృబాష : ___________________________
8. సాదారణ విద్యార్హతలు : ___________________________
9. సాంకేతిక విద్యార్హతలు : ___________________________
10. ఫోన్ నం. : ___________________________
11. 4వ తరగతి నుండి అర్హత పరీక్ష వరకు దరఖాస్తుదారు చదివిన సంస్థ లేదా సంస్థల పేర్లు (స్టడీ సర్టిపికేట్ జతపరచవలెను).

| పూర్తి చిరునామాతో సంస్థ పేరు, గ్రామం/మండలం /జిల్లా | ప్రవేశించిన తేది. | వదలివేసిన తేది. | ఉత్తీర్ణమైన తరగతి |
|---|---|---|---|
| | | | 4 |
| | | | 5 |
| | | | 6 |
| | | | 7 |
| | | | 8 |
| | | | 9 |
| | | | 10 |
| | | | ఇంటర్మీడియేట్ |
| | | | డిగ్రీ |

12. అర్హత పరీక్ష మార్కుల వివరములు

| రిజిస్టర్డ్ నం | పాసైన పరీక్ష మరియు తేది. | పొందిన మార్కులు | మొత్తం మార్కులు | శాతం |
|---|---|---|---|---|
| | | | | |
| | | | | |

13. ఎంప్లాయిమెంట్ కార్డు నం.______________________________, తేది.________
   1) ఏ మెడికల్ అథారిటీ చేత సేను ప్రభుత్వ సర్వీసునకు అనర్హుడిని అని ఎప్పుడూ ప్రకటించలేదని మరియు
   2) ఈ ధరఖాస్తులో తెలిపిన వివరాలన్నియు నాకు తెలిసనంత వరకు వాస్తవమేనని తెలుపుచున్నాను.

తేది:
స్థలం: దరఖాస్తుదారుని సంతకం

**గమనిక:–**1).ప్రకటనలో పేర్కొనిన ఉద్యోగములకు సూచించిన విద్యార్హతలకు సంబందించిన ఉత్తీర్ణత మార్కుల జాబితా, మెడికల్ బోర్డు(సదరము) చే జారీ చేయబడిన అంగవైకల్య శాత ధృవీకరణ పత్రము, ఎంప్లాయిమెంట్ కార్డు,4 వ తరగతి నుండి అన్ని బోనపైడ్ ధృవ పత్రములు మరియు నివాస ధృవపత్రములు (గజిటెడ్ అధికారిచే ధృవీకరించబడినవి) తప్పక జతపర్చవలెను. 2). ప్రతి ఉద్యోగమునకు విడివిడిగా దరఖాస్తు చేయవలెను. 3). ఇది వరకే ప్రభుత్వ ఉద్యోగులైన అభ్యర్థులు ఈ ప్రకటననుసరించి దరఖాస్తు చేసుకోదలచినచో వారి పై అధికారి యొక్క అనుమతి పత్రముతో మాత్రమే దరఖాస్తు చేసుకొనవలెను.లేని యెడల దరఖాస్తు తిరస్కరించబడును.